# తన్వి పోపూరి

పాలదొంగ వద్ద వచ్చి పాడేరు తమపాలిటిదై వమని బ్రహ్మాదులు

రోల గట్టించుక పెద్దరోలలుగా వాపోవు బాలునిముందర వచ్చి పాడేరు ।
ఆలకించి వినుమని యంబరభాగమునందు నాలుగుదిక్కులనుండి నారదాదులు ॥

నోరునిండా జొల్లుగార నూగి ధూళిమేనితో పారేటిబిడ్డనివద్ద బాడేరు ।
వేరులేనివేదములు వెంటవెంట జదువుచు జేలిచేలి యింతనంత శేషాదులు ॥

ముద్దులు మోమునగార మూలలమూలలదాగె-బద్దులబాలునివద్ద బాడేరు ।
అద్దివో శ్రీతిరువేంకటాద్రీశు డితడని చద్దికి వేడికి వచ్చి సనకాదులు ॥